సూర్య
నేటి దినపత్రిక
సోమవారం08
జనవరి 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు


# వైసిపి ఎంపీ గానే పోటీ చేస్తున్న

# తప్పుడు ప్రచారాలను నమ్మ వద్దు

## రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి స్పష్టం



**నెల్లూరు ,మేజర్ న్యూస్** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీగా నెల్లూరు నుండి పోటీ చేస్తున్నట్లు రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. దీనిపై తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదని అన్నారు. ఆదివారం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తన ప్రమేయం లేకుండా మీడియాలో తప్పుడు ప్రచారం చేయడం ఎంతవరకు సబబు అని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి వార్తలు చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతుందన్నారు. అందుకే వాటి గురించి పట్టించుకోనని చెప్పారు. అసత్య ప్రచారాలను చేయడం మంచిది కాదన్నారు. కొందరు పనికట్టుకొని ఇలాంటి దుష్ప్రచారం చేస్తున్నారని వేమిరెడ్డి మండిపడ్డారు. ఏవైనా సమస్యలు ఉంటే పార్టీలో అంతర్గత విషయమని, దీనిని భూతద్దంలో చూడడం దారుణమన్నారు. ఎన్నికల్లో ఎంపీగా నెల్లూరు నుండి పోటీ చేయడం తథ్యమని వేమిరెడ్డి పేర్కొన్నారు.

# అవ్వ తాత లకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న

# మహా నేత జగనన్న-మేకపాటి



**ఉదయగిరి మేజర్ న్యూస్.** ఎన్నికల సమయంలో అవ్వ తాతలకు 3000 పెన్షన్ ఇస్తానన్న మాట నిలబెట్టుకున్న మహాత నేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని వైఎస్సార్సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం నాడు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జరిగిన 3000 పెన్షన్ పెంపు ఉత్సవాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని మూడువేల పెన్షన్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారని తెలిపారు .సామాజిక పింఛన్లు అందుకున్న ప్రతి ఒక్కరికి మరింత ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి జగనన్న ప్రభుత్వంలో ప్రతినెల 1వ తేదీన వాలంటీర్లు ఇంటికి వచ్చి మరి పెన్షన్లు అందిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పెరిగిన ఫంక్షన్ అందుకున్న ప్రతి కుటుంబంలో ముందస్తు సంక్రాంతి పండగ వచ్చినట్లేనని తెలిపారు. గడిచిన ప్రభుత్వ పాలనకు ప్రస్తుత ప్రజా సంక్షేమ ప్రభుత్వ పాలనకు తేడాను ప్రజల గమనించాలని తెలిపారు. రానున్న మూడు నెలల్లో ఎన్నికలు జరుగుతున్నాయని ప్రతి ఒక్కరూ ఆలోచించి ప్రభుత్వ పథకాలు వాలంటీర్ల ద్వారా ప్రతి ఇంటికి చేరుస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలని కోరారు. జగన్మోహన్ రెడ్డి ప్రజలను నమ్ముకున్నారని

మిగతా 2లో

# జగన్ నిజస్వరూపం అదే...

- -బీసీల 34 శాతం రిజర్వేషన్‌ని...24 శాతానికి తీసుకురావడం
- -చట్టసభల్లో బీసీలకు అవకాశం కల్పించింది టీడీపీ ప్రభుత్వమే
- -మాజీ మంత్రి పొంగూరు నారాయణ
- -నెల్లూరు జిల్లా టీడీపీ కార్యాలయంలో ఘనంగా జయహో బీసీ
- - వాహనాలను ప్రారంభించిన టీడీపీ నేతలు
- -జయహో బీసీ బుక్ లెట్‌ను ఆవిష్కరించిన
- నారాయణ, బీద, అజీజ్, కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో...జయహో బీసీ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ, కర్నూల్ పార్లమెంట్ అధ్యక్షుడు %దీ% నాయుడు, మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి విచ్చేశారు. ముందుగా దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వర్ధిల్లాలి బీసీల ఐక్యత అంటూ నినాదాలు హోరెత్తించారు. ఈ సందర్భంగా బీసీలకి జరిగిన వివరిస్తూ... బుక్ లెట్లను వారు ఆవిష్కరించారు. అనంతరం పొంగూరు నారాయణ మాట్లాడుతూ... చట్ట సభల్లో...బీసీలకి అవకాశం కల్పించిన ఘనత దివంగత నందమూరి తారక రామారావు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడులదేనన్నారు. బీసీలను అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతోనే...వారికి 34 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగిందన్నారు. అయితే... 34 శాతాన్ని...మళ్లీ జగన్ ప్రభుత్వం 24 శాతానికి తీసుకువచ్చిందని విమర్శించారు. చట్ట సభల్లో ఏ వర్గమైనా డెవలప్

మిగతా 2లో

# మాట తప్పని,మడమ తిప్పని నాయకుడు

# ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి.

8లో...



# జగన్ నిజశ్వరూపం అదే...



కావాలంటే... ఖచ్చితంగా వారి వాయిస్ ఉండాలని తెలిపారు. అదే విధంగా వారి మెజారిటీ ఉంటే... వారికి కావాల్సింది సాధించుకుంటారని, వారి వర్గాలు అభివృద్ధి చెందుతాయని చెప్పారు. అదే విధంగా రూ. 75వేల కోట్ల ఫండ్స్ ని దారి మళ్లించేశాడని ఆరోపించారు. 13 జిల్లాలకి 13 బీసీ భవనాలను సాంక్షన్ చేసి...టెండర్లు పిలిపించి...పనులు ప్రారంభిస్తే...వాటిని ఈ ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. ఆదరణ పథకం ద్వారా...లక్షలాది మంది బీసీలు లబ్ధి పొందారని తెలిపారు. బీసీలను జగన్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. సీఎం కింద ఉండే అధికారులు, సలహాదారులు బీసీలైతే...కింద వాళ్లకి బెనిఫిట్ అవుతుందన్నారు. అన్నీ వర్గాల వారు ముఖ్యమంత్రి కింద ఉంటే... ఎన్నో ప్రయోజనాలు ఉంటాయన్నారు. ఈ రోజు జగన్మోహన్‌రెడ్డి ముఖ్య సలహాదారులు, సలహాదారుల్లో ఒక్కరైనా బీసీలు ఉన్నారని ఆయన ప్రశ్నించారు. 2024లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని...బీసీల అభ్యున్నతికి కృషి చేస్తామని నారాయణ హామీ ఇచ్చారు. బీద రవిచంద్ర మాట్లాడుతూ... వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో బలహీన వర్గాలపై దాడులు, కేసులు, అరాచకాలు పెరిగిపోయాయన్నారు. వీటిని నియంత్రించాలని తెలుగుదేశం పార్టీ పదే పదే చెబుతున్నా... ప్రభుత్వంలో చలనం లేదని ఆరోపించారు. గడిచిన నాలుగున్నారేళ్లలో ఈ ప్రభుత్వంలో 74 మంది తెలుగుదేశం పార్టీకి చెందిన బీసీ నేతల్ని దారుణంగా హత్య చేశారన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక...ఆదరణ పథకం ఏమైపోయిందో తెలియదని...అలాగే బీసీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించేశారని ఆరోపించారు. రిజర్వేషన్లు పది శాతం తగ్గించిన ఘనత కూడా జగన్‌కే దక్కుతుందని ఎద్దేవా చేశారు. ఓ మోసపు వాగ్ధానాలు...భూటకపు ప్రకటనలు చేసుకోవడం, సోషల్ మీడియా ద్వారా ఇతర పార్టీలపై బురదజల్లడం తప్పితే...వారికి చిత్తశుద్ధి లేదనదే దీంతో అర్ధమైపోయిందన్నారు.

అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ....బీసీలందరూ వారి కాళ్ల మీద వారు నిలబడుతారన్న ఉద్దేశంతోనే ఆదరణ పథకం తీసుకువచ్చామన్నారు. డబ్బులు ఇస్తే ఖర్చు అయిపోతాయని...అదే పనిముట్లు ఇస్తే... పనిని శ్రద్ధగా చేసుకోవడంతోపాటు...మరొకరికి ఉపాధి కలిగించే అవకాశం ఉంటుందని ఆ పథకాన్ని తీసుకు రావడం జరిగిందన్నారు. జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి డబ్బులు చేతికి ఇవ్వడం తప్ప...మరొక అభివృద్ధి చేయలేదన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక బీసీ వృత్తి పూర్తిగా కనుమరుగైపోతుందని ఆరోపించారు. చంద్రబాబునాయుడుని మనం ముఖ్యమంత్రి చేసుకుంటే...మన అందరి భవిష్యత్ బాగుంటుందన్నారు. 2024లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ, కర్నూల్ పార్లమెంట్ అధ్యక్షుడు %దీ% నాయుడు మాట్లాడుతూ...నందమూరి తారక రామారావు, చంద్రబాబునాయుడు, నారా లోకేష్ హయాంలోనే...బీసీలకు స్వర్ణ యుగం నడిచిందన్నారు. అయితే ఇప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి....బీసీలను ఒక బానిసలుగా చూస్తున్నారన్నారు. ఇందుకు ఉదాహారణే...అచ్చెంనాయుడు మీద కేసులు పెట్టడమని గుర్తు చేశారు. జగన్మోహన్‌రెడ్డి ఖబద్ధార్...బీసీల జోలికి వస్తే...నీ పతనం తప్పదని ఆయన హెచ్చరించారు. 2024లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని...బీసీలందరికి చంద్రబాబునాయుడు అండగా నిలుస్తారని తెలిపారు.

# అంగన్వాడి కుటుంబానికి అండ...



## 70 వేలు ఆర్థిక సహాయం...

## కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్..

## జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి.

## గునుకుల కిషోర్..

సంగం.మేజర్ న్యూస్. సంగం మండలం తరుణవాయి గ్రామంలో ఇటీవల మృతి చెందిన అంగన్వాడీ కార్యకర్త వనమ్మ కుటుంబాన్ని ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ ,జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ఆదివారంపరామర్శించారు.వనమ్మ కుటుంబాన్ని ఓదార్చారు.అనంతరం కుటుంబానికి 70 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జానీ మాస్టర్ మాట్లాడుతూ వనమ్మ కుటుంబానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు.ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలు ,మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. చిన్న బిడ్డల అలనా పాలన చూస్తూ తమ కన్నబిడ్డలుగా చూసుకునే అంగన్వాడి కార్యకర్తల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకపోవడం దారుణమని అన్నారు. ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల పై చేయి చేసుకోవడం సరికాదన్నారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కడుపు మండి వీధికి ఎక్కిన కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆత్మకూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భాను కిరణ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## అవ్వ తాత లకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మహా నేత జగనన్న-మేకపాటి

కానీ ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ కుట్రలు ,కుతంత్రాలు , పోత్తులు, పవన్ కళ్యాణ్ లాంటి నాయకులను నమ్ముకుని ఎన్నికలకు పోతుందని దీని ప్రజలు గమనించాలని తెలిపారు. రానున్న ఎన్నికల కురుక్షేత్రం ఒకతల ఉన్న రాముడికి, 10తలలు ఉన్న చంద్రబాబు లాంటి రావణాసురుడికి మధ్య యుద్ధం లాంటిదని, రాష్ట్ర ప్రజలు రాముని గెలిపించుకొని రావణాసురుని రాజకీయాల నుంచి శాశ్వతంగా ఇంటికి పంపాలని తెలిపారు. నిజంగా చంద్రబాబు నాయుడుకి ప్రజల పైన విశ్వాసం ఉంటే ఒంటరిగా పోటీ చేసి జగన్మోహన్ రెడ్డిని ఎన్నికల కురుక్షేత్రంలో ఎదుర్కోవాలని సవాలు విసిరారు. అనంతరం ఏపీ వైస్సార్ టి ఏ క్యాలండర్, డైరీ లను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మండలవై స్ ఎంపీపీ మట్ల శాంతి జడ్పీటీసీ మోడీ రామాంజనేయులు మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ గానుగపెంట ఓబుల్ రెడ్డి మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి జడ్పీకోప్షన్ తజద్దీన్ ఎంపీటీసీ తిరుపతి ఎంపీడీఓ ఈశ్వరమ్మ ఈఓపి ఆర్డీ మల్లిఖార్జున నాయకులు గౌసమొహిద్దీన్ బలిపోయిన శ్రీనివాసులు ముత్తు జా హుస్సేన్ అక్కి భాస్కర్ రెడ్డి గడియాల్చి ఎ స్ ద్దా ని సోమిరెడ్డి తిరుపతిరెడ్డి పంచాయతీ కార్యదర్శులు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ఎంపీ గానే పోటీ చేస్తున్న

## - తప్పుడు ప్రచారాలను నమ్మ వద్దు

## రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి స్పష్టం



నెల్లూరు ,మేజర్ న్యూస్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీగా నెల్లూరు నుండి పోటీ చేస్తున్నట్లు రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. దీనిపై తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదని అన్నారు. ఆదివారం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తన ప్రమేయం లేకుండా మీడియాలో తప్పుడు ప్రచారం చేయడం ఎంతవరకు సబబు అని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి వార్తలు చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతుందన్నారు. అందుకే వాటి గురించి పట్టించుకోనని చెప్పారు. అసత్య ప్రచారాలను చేయడం మంచిది కాదన్నారు. కొందరు పనికట్టుకొని ఇలాంటి దుష్ప్రచారం చేస్తున్నారని వేమిరెడ్డి మండిపడ్డారు. ఏవైనా సమస్యలు ఉంటే పార్టీలో అంతర్గత విషయమని, దీనిని భూతద్దంలో చూడడం దారుణమన్నారు. ఎన్నికల్లో ఎంపీగా నెల్లూరు నుండి పోటీ చేయడం తధ్యమని వేమిరెడ్డి పేర్కొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి



పెళ్లకూరు మేజర్ న్యూస్ :గుర్తుతెలియని వాహనం డీకొని రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని చావాలి వద్ద చోటు చేసుకుంది.సమాచారం అందుకున్న ఎస్సై కె శ్రీకాంత్ ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరశీలించారు.ఎస్సై వివరాలు మేరకు మండలంలోని శిరసనంబేడు గ్రామానికి చెందిన బిట్రగుంట జనార్ధన్ రాజు (86) మతిస్థిమితం లేక తన స్వగ్రామం శిరసనంబేడు నుండి శనివారం అర్ధరాత్రి నడుచుకుంటూ చావాలి జాతీయ రహదారి వైపు వచ్చారని ఈ క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీ కోని చనిపోయారని తెలిపారు.పోస్ట్ మర్టం నిముత్తం మృతదేహాన్ని నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై కె శ్రీకాంత్ పేర్కొన్నారు.

## జిల్లాస్థాయి చెకుముఖి పోటీలలో ద్వితీయ స్థానంలో లుంబిని విద్యార్థులు





**చేజర్ల, మేజర్ న్యూస్:** కావలి విశ్వోదయ బాలుర హైస్కూల్ నందు ఆదివారం నిర్వహించిన జిల్లాస్థాయి చెకుముకి పోటీలలో బాగంగా ప్రైవేట్ స్కూల్స్ విభాగములో చేజర్ల మండలానికి చెందిన లుంబిని విద్యాలయం విద్యార్డులు కె.కృష్ణ కౌశిక్, బి.సింధు హాసిని, యు.హేమతేజలు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకోవడం జరిగింది. విద్యార్థుల ప్రతిభపట్ల చేజర్ల మండల ప్రజలు మరియు లుంబిని విద్యాలయ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ప్రతి కాంపిటేషన్ లో లుంబిని విద్యాలయం తన ప్రత్యేకతను చాటుకుంటుందని స్కూల్ యాజమాన్యం కరస్పాండెంట్ బి.రమేష్ ను పలువురు అభినందింస్తున్నారు.

## ది పవర్ ఆఫ్ జనసేనలో డెడ్ విత్ చిరంజీవి యువత ర్యాలీ



**నెల్లూరు మేజర్ న్యూస్** జనసేన పార్టీ సిటీ నిర్దేశకులు వేములపాటి అజయ్ ఆధ్వర్యంలో చిరంజీవి యువత మరియు మెగా అభిమానులు జనసేన కార్యకర్తలు నాయకులు అందరూ కూడా ఒక్కటి గా ఉన్నారని తెలియజేస్తూ విఆర్ సెంటర్ నుంచి గాంధీ బొమ్మ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు పిల్లుల మధ్య తగువుపెట్టి రొట్టెముక్క ఎత్తుకుపోతుంది ఒక కోతి ఇది చిన్నప్పుడు విన్న నీతి కథ ఆ నీతి కథలు మేమూ విన్నాం మా నాయకులు అమాయకులు కాదు మిత్రపక్షాలైన రెండు పార్టీల అభ్యర్థుల మధ్య తగువు పెట్టి మీరేదో లాభపడాలి అనుకోవడం పొరపాటే వైసిపీ నాయకులారా అధికారమే పరమావధిగా వచ్చిన వైసీపీ నాయకులు ప్రజల ఆదరణకు నోచుకోలేకపోయారూ ఎగిరిపోతే ఎంత బాగుంటుందని పాట ప్రస్తుతం వైఎస్ఆర్సిపి లో ఎమ్మెల్యేలు ఎంపీలు పాడుతున్నారు నాలుగున్నర సంవత్సరం చేసిన పాపాలు చాలు ఇక ఎగిరిపోతామని వెళ్ళిపోతుంటే వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఫ్యూజ్ లు ఎగిరిపోతున్నాయని బయట టాకు కేవలం అధికారం పదవులే కాకుండా సేవ చేయడానికి వచ్చిన జనసేన నాయకులను జనసేన పార్టీ ని ఆదరించవలసిందిగా ప్రజలందరినీ కోరుకుంటున్నాను. జనసేన పార్టీ విభాగాలైన చిరంజీవి యువత,అఖిల భారత చిరంజీవి యువత,మెగా వారసుల అభిమానులు అందరూ కూడా పవన్ కళ్యాణ్ నిర్ణయం ఆచరించటానికి సిద్ధంగా ఉన్నారు రాజ్యాధికారం కి నోచుకోని అనేకమంది పవన్ కళ్యాణ్ గారి ఆశయాలకు జనసేన పార్టీకి మద్దతు ఇస్తున్నారు వైఎస్ఆర్సిపి నాయకులు ఎవరైతే ఉన్నారో వారు ఇప్పటిదాకా చేసిన అభివృద్ధి చూసుకోవాలి కానీ పక్క పార్టీలు వేలెత్తి చూపించే పరిస్థితి మీకు లేదని మనవి చేసుకుంటూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేన తెలుగుదేశం పార్టీ అధికారం సాధించబోతున్నాయి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నాయివీటికి మేమందరం కూడా సంసిద్ధులు గా ఉన్నామని తెలియజేస్తూ ఈ ర్యాలీ నిర్వహించడం జరిగింది జనసేన పార్టీ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,చిరంజీవి యువత నాయకులు జనసేన జిల్లా అధికార ప్రతినిధి కారంపూడి కృష్ణారెడ్డి,చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు జనసేన సీనియర్ నాయకులు ఇంచార్జ్ జనసేన పార్టీ లీగలతదితరులు పాల్గొన్నారు

# కోవెరపాలెంలో ఉచిత వైద్య శిబిరం



**తోటపల్లి గూడూరు మేజర్ న్యూస్ :**తోటపల్లి గూడూరు మండలం లోని కోవెర పాలెం గ్రామంలో ఆదివారం దివంగత ముత్యాల రమణయ్య జ్ఞాపకార్థం వారి మనుమలు మనుమరాండ్రు ఆధ్వర్యంలో నెల్లూరు ఏపీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ శ్రీ సత్య పీడియాట్రిక్ మరియు ఆర్థోపెడిక్ క్లినిక్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 300 మందికి పైగా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఎం శ్రావణ్ కుమార్ ,చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పి మణిమృదుల, యూరాలజిస్ట్ డాక్టర్ జి గోకుల్ సచి కేత్, డాక్టర్ పి హరితకుమారి, ఆదిత్య స్పెషాలిటీ క్లినిక్ వైద్యులు డాక్టర్ పి మంజూష వైద్య సిబ్బంది ఆయా వ్యాధులకు చికిత్స పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ తాను స్వగ్రామంలో ప్రాథమిక పాఠశాలలో చదువుకొని వైద్య విద్యను అభ్యసించి తమ తల్లిదండ్రులు కుటుంబీకుల సహకారంతో స్వగ్రామంపై మమకారంతో పేద వర్గాలకు వైద్య సేవ చేయాలన్న సంకల్పంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ క్యాంప్ నిర్వహణకు సహకరించిన తన తోటి వైద్యులకు కుటుంబీకులకు గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరంలో స్థానిక సర్పంచ్ తలమంచి సురేంద్రబాబు, ముత్యాల సుధాకర్ ముత్యాల శ్రీనివాసులు ముత్యాల చిట్టిబాబు వెంకటసుబ్బయ్య మనోహర్ స్థానిక నేతలు గ్రామస్తులు పాల్గొన్నారు

# పింఛన్లను పంపిణీ చేసిన సమన్వయకర్త



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండల పరిషత్ కార్యాలయంలో ఉదయగిరి వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా పెంచిన పింఛన్లను పంపిణీ చేశారు వాటితో పాటు కొత్తగా మంజూరైన 103 పింఛన్లను కూడా పంపిణీ చేశారు మండలంలో మొత్తం 5782 పింఛన్లు కాగా ఒక కోటి 73 లక్షల పదివేల 500 రూపాయలు అందజేశారు ఈ కార్యక్రమానికి ఎంపీపీ ఐ మోహన్ రెడ్డి జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి ఈవోపీఆర్డి కామేశ్వరరావు సర్పంచి ఎన్ సుజనా మండల వైసీపీ కన్వీనర్ రేవునూరి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో మొదటి స్థానంలో ఉంటాడన్నారు పేద ప్రజల సంక్షేమం ఆలోచించి ప్రతి పథకాన్ని అన్ని విధాల ఉపయోగపడేలా అమలుపరుస్తున్నారని తెలిపారు అలాగే సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు అనుకూలంగా పథకాలు రచించుకొని అమలుపరుస్తూ వారి శ్రేయస్సును కాంక్షిస్తున్నారన్నారు చిన్నపిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించడం వారికి అనువైన పౌష్టికాహారాన్ని అందించడం ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు విద్యా సామాగ్రిని అందించడం మధ్యాహ్నం భోజనాన్ని అందించడం తదితర పథకాలను అమలు పరుస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు అలాంటి ముఖ్యమంత్రి మన దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నారన్నారు తెలుగుదేశం ప్రభుత్వంలో పింఛన్ పొందాలంటే అనేక కష్టాలు పడాల్సి వచ్చేదని అనేక ఆ కమిటీలు అంటూ తిప్పుకుంటూ ఉండేవారిని కేవలం ఏ ఒక్కరికో ఇచ్చి సరి పెట్టే వారిని ప్రస్తుత ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందిస్తున్నారు దుర్మార్గ పాలన అందించిన తెలుగుదేశం ప్రభుత్వమేనని పొరపాటున అలాంటి ప్రభుత్వానికి మద్దతు ఇచ్చినామంటే ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు ఏప్రిల్ మేలో ఎన్నికలు రాబోతున్నాయని ప్రతి ఒక్కరూ ఆలోచించి తిరిగి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు ఉదయగిరి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు సాగాలంటే నన్ను గెలిపించాలని ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించుకోవాలన్నారు ఎన్నికల సమయంలో లేనిపోని మాటలు చెబుతూ 1000 లేదా 2000 తీసుకోమంటూ ముందుకు వస్తారని అలాంటి వారి మాటలు నమ్మి మోసపోవద్దని మంచి మనసుతో ఆలోచించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మలిరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి మాజీ మండల కన్వీనర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సొసైటీ డైరెక్టర్ పోల్బోయిన వెంకటేశ్వర్లు ఎంపీటీసీ సభ్యులు గవ్వల మల్లికార్జున పల్లా పురుషోత్తం ఏకశిరి భవాని దేగ వంశీ జిల్లా మహిళా సంయుక్త కార్యదర్శి నాగమణి జె సి ఎస్ కన్వీనర్ పల్లాల ప్రసాద్ రెడ్డి ఉంటా నరసింహులు నరసింహారెడ్డి భయపరెడ్డి విజయకృష్ణారెడ్డి ఎమ్ రాజారెడ్డి కొండారెడ్డి రామయ్య వై కొండల్రావు రోడ్డ కొండయ్య దాట్ల రమణారెడ్డి భోగి రెడ్డి రమణారెడ్డి రావూరి సుధాకర్ రెడ్డి పంచాయితీ ఈవో బి శ్రీనివాసరెడ్డి కార్యాలయం సిబ్బంది తదితరులు ఉన్నారు

## వైసీపీ గూటిలోకి తెలుగుదేశం నేతలు



**వింజమూరు మేజర్ న్యూస్**వింజమూరు మండలం కాటేపల్లి పంచాయితీ సర్పంచ్ విజయలక్ష్మి సోదరుడు రామయ్య మాజీ విఆర్ఓ ఎం కొండారెడ్డి ఆదివారం ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు వారిని రాజగోపాల్ రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా వైసీపీ బలోపేతానికి శాయా శక్తుల కృషి చేయాలని వారికి సూచించారు మండలంలో వైసిపి గతంలో కంటే అధిక మెజారిటీ పొందాలని అందుకు అందరం కలిసి కృషి చేయాల్సి ఉందన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఐ మోహన్ రెడ్డి జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి మండల వైసీపీ కన్వీనర్ రేవు నూరి శ్రీనివాసులు రెడ్డి సొసైటీ చైర్మన్ మలిరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి ఇతర వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు


## ఉద్యోగ ప్రకటన

నేతాజీ మెమోరియల్ కమిటీ cc No:3033 pending in the honourable high court of A.P the government memo No:ESE02-17/38/8-2020 -PSI-CSE నేతాజీ మెమోరియల్ కమిటీ సూళ్లూరుపేట - తిరుపతి జిల్లా వారి ఆధ్వర్యంలో నడుపుచున్న NMCఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పడిన ఖాళీ పోస్ట్ ప్రభుత్వ నిబంధనల మేరకు భర్తీ చేయుటకు అనుమతి ఇచ్చినది కనుక అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తు కోరుచున్నాము.

ఖాళీ వివరములు : సెకండరీ గ్రేడ్ టీచర్ -1

ఎంపిక విధానము:

1) డిపార్ట్మెంట్ నామినీచే ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చేయబడును.
2) వయోపరిమితి ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఎంపిక చేయబడును.
3) ప్రభుత్వ నిబంధనలు మేరకు విద్య అర్హత కలిగి ఉండాలి.
4) టెట్ అర్హత తప్పనిసరి కలిగి ఉండాలి.

దరఖాస్తు చేసుకోవలసిన తేది. 22-01-2024

దరఖాస్తు పంపవలసిన చిరునామా: NMC ఎయిడెడ్ ఎలిమెంటరీ స్కూల్, నాగరాజుపురం, సూళ్లూరుపేట (గ్రామం,పోస్ట్),తిరుపతి జిల్లా. పిన్ కోడ్-525121

అభ్యర్థులు పూర్తిచేసిన దరఖాస్తులను రిజిస్టర్ పోస్ట్ ద్వారా పంపవలెను.

పోస్టల్ ఆలస్యమునకు మేము బాధ్యులు కాము.

Subject: to out come of WP No:31010/2022 pending before the honourable high court of Andhra Pradesh.

# సమన్వయకర్త సాక్షిగా దళిత మహిళా నేతకు ఘోర అవమానం

**- వేదిక పైకి ఆహ్వానించని అధికారులు**

**- ఇదేనా సామాజిక న్యాయమన్న ప్రజలు**



**కొండాపురం ,మేజర్ న్యూస్ ::** కొండాపురం మండల ఉప మండల పరిషత్ అధ్యక్షురాలు బండ్లమూడి నాగేంద్రమ్మను ఆదివారం నాడు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం అధికారులు ఘోరంగా అవమానించారు. వైసిపి ఉదయగిరి నియోజకవర్గం సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి సాక్షిగా ఈ ఘోర అవమానం చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ఈ నెల నుంచి సామాజిక భద్రత పింఛన్లను నెలకు రూ. 2750 నుంచి రూ.3000కు పెంచింది. ఈ పెంచిన పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం నాడు స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పిటిసి, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులను అతిధులుగా ఆహ్వానించారు. లబ్ధిదారులు కూడా దాదాపు 300 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వేదిక మీదకు అతిధులందరినీ ఆహ్వానించారు. అయితే ఉప మండల పరిషత్ అధ్యక్షురాలు అయిన నాగేంద్రమ్మను మాత్రం వేదిక పైకి అధికారులు ఆహ్వానించలేదు. ఆమె లబ్ధిదారులతో కలిసి వేదిక కిందనే కూర్చోవాల్సి వచ్చింది. ఆమె దళిత మహిళ కావడంతోనే అధికారులు ఇలా చేశారని కార్యక్రమంలో పాల్గొన్న పలువురు గుసగుసలాడుకున్నారు. ఇదేనా సామాజిక న్యాయం అని చర్చించుకున్నారు. పలువురు మహిళలు సర్పంచులుగా ఉన్నప్పటికీ వారి బదులు వారి భర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నప్పటికీ వారిని కూడా పేరు పెట్టి పిలిచి వేదికపైకి ఆహ్వానించి మాట్లాడే అవకాశం కల్పించారు. స్వయంగా కార్యక్రమానికి హాజరైన దళిత మహిళ నేతను మాత్రం కళ్ళ ముందు కనిపిస్తున్నా వేదిక పైకి పిలవాలనేహో జ్ఞానం అధికారుల్లో లేకపోవడం బాధాకరం. వేదిక పైకి పిలవకపోవడానికి ఆమె మహిళ కావడమా లేక దళిత నేత కావడమా? మహిళలు, దళితులు అంటే చిన్న చూపా? అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

# పందుల దాడిలో తీవ్రంగా గాయపడ్డ మహిళ.

**బోగోలు మేజర్ న్యూస్:-**బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ పరిధిలోని హెూరేబ్ చర్చి వద్ద ఆదివారం మహిళ పై పందులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. సకాలంలో స్థానికుల స్పందించి పందులను చెదరగొట్టి మహిళను రక్షించారు. ఈ దాడిలో మహిళ కు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు మహిళను చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఇటీవల కాలంలో తమ ప్రాంతంలో పందుల సంచారం అధికంగా ఉందని అధికారులు నాయకులు స్పందించి జనావాసాలలో పందులు సంచరించకుండా చర్యలు చేపట్టాలనీ మరలా ఇటువంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

# బీసీలకు అండ - తెలుగుదేశం పార్టీ అజెండా.



**మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం.**

**నాయుడుపేట (మేజర్ న్యూస్):**బీసీలకు అండగా నిలవాలని అజెండాతో ముందుకు సాగుతున్న తెలుగుదేశం పార్టీతోనే బీసీ సామాజిక వర్గాలకు న్యాయం జరుగుతుందని మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. ఆదివారం నాయుడుపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నాలుగున్నర ఏళ్ల వైసిపి రాక్షస పాలనలో రాష్ట్రంలో అవినీతి,దుర్మార్గాలు పిచ్చి మీరాయని అన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందన్నారు.త్వరలో బీసీ చైతన్య యాత్ర ద్వారా ప్రజలకు మరింత చేరువగా తెలుగుదేశం పార్టీ వెళుతుందన్నారు.వైసీపీ రాక్షస పాలనను బంగాళాఖాతంలో కలిపినందుకు రాష్ట్ర ప్రజలు ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అరాచకాలకు అడ్డాగా మారిందన్నారు. వైసీపీ నాయకులు లిక్కర్ దోపిడీకి పాల్పడుతున్నారని తెలిపారు.దేశవ్యాప్తంగా ఆన్లైన్ పేమెంట్లు జరుగుతున్నప్పటికీ, రాష్ట్రంలో మద్యం విక్రయాల్లో గూగుల్ పే, ఫోన్ పే వంటి వాటికి ఆస్కారం లేకుండా కోట్ల రూపాయల దోచుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఇసుక సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా పోయిందన్నారు. వైసిపి నాయకులు అడ్డదారుల్లో ఇసుకను తరలించి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. వైసీపీ నాయకుల గ్రావెల్ దోపిడీ కారణంగా గ్రామీణ రోడ్లు అస్తవ్యస్తంగా తయారయ్యాయి అన్నారు.ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించిన తర్వాత సామాన్యులను సైతం ఎమ్మెల్యేని చేశారని గుర్తు చేశారు. అప్పట్లో ఓ బస్సు కండక్టర్ బగ్గిడి గోపాల్ ను ఎమ్మెల్యేను చేసిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. అప్పట్లో కాంగ్రెస్ పార్టీలో పెత్తందారులకు,కోటీశ్వరులకు మాత్రమే రాజకీయ అధికారం ఉండేదని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు పార్టీ పెట్టిన తర్వాత బీసీలకు,యువతకు ప్రాధాన్యత ఇచ్చి ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా చేశారన్నారు. బీసీలకు రాజ్యాధికారం ఇచ్చింది తెలుగుదేశం పార్టీ మాత్రమే అన్నారు. నేడు జగన్మోహన్ రెడ్డి బీసీల జపం చేస్తూ, బీసీ సాధికార బస్సు యాత్ర చేయడం బీసీల మీద కపట ప్రేమ మాత్రమే అన్నారు. జగన్మోహన్ రెడ్డి బీసీల ఆర్థిక అభివృద్ధికి ఎలాంటి చర్యలు చేపట్టలేదని అన్నారు. నాలుగు ఏళ్ల వైసిపి పాలనలో 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసినప్పటికీ కేవలం 132 కోట్ల రూపాయలు మాత్రమే బీసీలకు ఖర్చు చేశారని తెలిపారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఐదేళ్ల పాలనలో బీసీ సబ్ ప్లాన్ అమలు చేసేందుకు సుమారు 34 వేల కోట్ల రూపాయలను ఖర్చు పెట్టారని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి నామినేటెడ్ పదవులను ఇవ్వడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు హయాంలో బీసీలు స్వయం ఉపాధి పనులకు 90 శాతం సబ్సిడీతో అనేక రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. బీసీ కార్పొరేషన్ పరిధిలో 41629 మందికి ఆదరణ పథకం ద్వారావివిధ రకాల పరికరాలు అందించినట్లు గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు స్థానిక సంస్థల్లో బీసీ లకు 34 శాతం రిజర్వేషన్ ఇచ్చారని గుర్తు చేశారు. బీసీలపై కపట ప్రేమ నటిస్తున్న జగన్మోహన్ రెడ్డి 24 శాతం మాత్రమే రిజర్వేషన్ ఇచ్చి 10 శాతం తగ్గించారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి బీసీలను ఓటు బ్యాంకు గా మాత్రమే చూస్తున్నారని అన్నారు. బీసీల అభివృద్ధి, బీసీలకు రాజ్యాధికారం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమైందని గుర్తు చేశారు. బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్న జగన్మోహన్ రెడ్డికి రానున్న ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీలకు మరింత ప్రాధాన్యత పెరుగుతుందన్నారు. చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బీసీలు పట్ల కపటి ప్రేమ చూపిస్తున్న జగన్మోహన్ రెడ్డిని మరోసారి నమ్మి మోసపోవద్దని కోరారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి పసల గంగా ప్రసాద్, మైలారి రాజశేఖర్, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు అవధానం సుధీర్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ ప్రసాద్ నాయుడు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు నెలవల ప్రసాద్, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి ఎన్ ప్రసాద్ నాయుడు, నియోజకవర్గ రైతు ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు, నియోజకవర్గ రైతు ఉపాధ్యక్షులు కె.వి నాయుడు, మండల బీసీ సెల్ అధ్యక్షులు ఎస్ కృష్ణయ్య, తెలుగు మహిళ జిల్లా ఉపాధ్యక్షురాలు చెందేటి సుజాత, జిల్లా పార్టీ కార్యదర్శులు మొండెం బాబు రమణయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు కాపులూరు చక్రపాణి, బల్లి ముత్యాలయ్య,వాకిరి వెంకటేశ్వర్లు, ఐ టీడీపీ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నాపై దుష్ప్రచారం మానండి - రెడ్లందరూ నా వైపే






**గూడూరు నియోజకవర్గ స్థాయి రెడ్ల సమావేశంలోఎమ్మెల్యే పాశం సునీల్ వెల్లడి**

**సునీల్ గెలుపు కోసం ఎందాకైనా సై... రెడ్డి సామాజిక వర్గం**

**కోట, మేజర్ న్యూస్** తనపై చేస్తున్న దుష్ప్రచారాన్ని ఆపాలని నియోజకవర్గంలోని రెడ్డి సామాజిక వర్గం మొత్తం సహకారం తనకే ఉందని గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. కోట మండల కేంద్రంలోని రెడ్డి కళ్యాణ మండపంలో ఆదివారం గూడూరు నియోజకవర్గ రెడ్ల స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ టిడిపి అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో గూడూరు నియోజకవర్గంలో రెడ్ల సహకారంతో మీ సునీల్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. నేను అబద్ధాలు చెప్పను చెప్పిందే చేస్తా ఇబ్బంది పెట్టే రకం కాదు అందుకే నన్ను అందరూ ఇష్టపడతారని.. అందుకే నేను అందరిని పార్టీలోకి ఆహ్వానిస్తున్నానన్నారు. నేను తెలుగుదేశం ప్రభుత్వంలో రోడ్లు వేశాను, స్కూల్ కట్టించాను, కాలువలు త్రవ్వించాను మరెన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు రెడ్ల సామాజిక వర్గం సహకారంతోనే చేశానన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ని ఎమ్మెల్యేగా సునీల్ ను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే నా నుండి మీరు ఆశించిన పనులు నేరుగా చేసుకోవచ్చన్నారు. టిడిపి ప్రభుత్వంలో పేద రెడ్లు, మధ్యతరగతి రెడ్లే అత్యధికంగా పార్టీని నడిపిస్తున్నారని.. ఒకరిద్దరు కోటీశ్వరులు మాత్రం వైసీపీలో ఉన్నారన్నారు. టిడిపి ప్రభుత్వంలో చేసిన పనులకు బిల్లులు ఇవ్వకుండా పార్టీలో ఉంటేనే బిల్లులు చెల్లిస్తాం అంటూ బ్లాక్ మెయిల్ చేస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కరెంటు చార్జీలు, పెట్రోల్, బస్ చార్జీలు పెరిగాయిఅని మన ప్రభుత్వం వచ్చిన వెంటనే వాటన్నింటినీ తగ్గిస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ ఏర్పడినప్పటి నుండి ఈ ప్రాంతంలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నాయకులకే మంచి అవకాశాలు కల్పించిందన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చి నా ముందు కూర్చున్న వైసిపి నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.మన రాష్ట్రానికి రాజధాని ఏదో చెప్పుకోలేని దీన స్థితిలో రాష్ట్ర ప్రజలు ఉన్నారన్నారు. రాష్ట్రానికి దశ దిశ చంద్రబాబు మాత్రమే అని ఆయనను ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రెడ్డి సామాజిక వర్గ రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులందరూ ముక్తకంఠంతో వచ్చే ఎన్నికల్లో పాశం సునీల్ కుమార్ గెలుపు కోసం ఎందాకైనా సై... అంటూ గూడూరు నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ఏకకంఠంతో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కోట మండల పార్టీ అధ్యక్షుడు మద్దాలి సర్వోత్తమ్ రెడ్డి ,రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి పలగాటి భాస్కర్ రెడ్డి, గూడూరు టౌన్ అధ్యక్షుడు పులిమి శ్రీనివాసులు, తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి తూపిలి రాధాకృష్ణారెడ్డి.వాకాడు ,చిట్టమూరు మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు మధుసూదన్ రెడ్డి, గణపతి కిషోర్ నాయుడు, నెల బల్లి భాస్కర్ రెడ్డి, రాష్ట్ర రైతు అధ్యక్షుడు శివ కోటారెడ్డి,వెంకటరమణారెడ్డి.చిట్టమూరు మాజీ జడ్పిటిసి భారతి.మట్టం శ్రావణి ,రామిరెడ్డి సునీల్ కుమార్ రెడ్డి ,గూడూరు రూరల్ అధ్యక్షుడువెంకటేశ్వరరాజు, పట్టాభిరామిరెడ్డి.నియోజకవర్గ టిడిపి రెడ్డిసామాజికవర్గనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఖైర్ ఎ ఉమ్మత్ కాన్ఫరెన్స్ షెహరి జమియ్యత్ అహ్లెహదీస్ కావలి ఆధ్వర్యంలో ఇస్తిమ కార్యక్రమం





**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో స్థానిక సన్నిబోయిన నారాయణ కళ్యాణ మండపం నందు ఖైర్ ఎ ఉమ్మత్ కాన్ఫరెన్స్ షెహరి జమియ్యత్ అహ్లెహదీస్ కావలి ఆధ్వర్యంలో ఇస్తిమ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్టేట్ నాయబ్ అమీర్ కరీం సాహెబ్,కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఈతముక్కల బాలమురళి రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విచ్చేసిన అతిథులకు కొత్త మసీదు ప్రెసిడెంట్ షేక్ నజీర్ అహ్మద్, సెక్రెటరీ షేక్ జమీర్ ,సయ్యద్ ఇలియాస్, దస్తగిరి పఠాన్,సయ్యద్ ఇంతియాజ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఉత్తమ సమాజం పేరుతో సభను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కేతిరెడ్డి శివ కుమార్ రెడ్డి, షాహుల్,మండలి కృష్ణారావు, వడ్లమూడి వెంకటేశ్వర్లు, రామ్మోహన్ రెడ్డి, దర్శగుంట మహేంద్ర, ఆన్సర్, కొత్త మసీద్ కమిటీ సభ్యులు పటాన్ ఇర్ఫాన్ ,సులేమాన్, రెహమాన్ ,షేక్ ఇర్ఫాన్, మాభాష, పటాన్ రఫీ తదితరులు పాల్గొన్నారు

## హత్య కేసులో బెయిల్ పిటిషన్ దాఖలు



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజన్ న్యూస్.** ఇటీవల శ్రీకాళహస్తి పట్టణంలో సంచలనం సృష్టించిన మహిళ హత్య కేసులో నిందుతులుగా నిర్ధారిస్తూ తిరుచానూరు ప్రాంతానికి చెందిన ఇద్దరు మహిళలను శ్రీకాళహస్తి రూరల్ పోలీసు వారు అరెస్ట్ చేసి 24-12-2023. న రిమాండ్ నకు పంపిన కేసులో ముద్దాయిల తరుపున బెయిల్ పిటీషన్ దాఖలు. ఒక మహిళ ను చంపి శ్రీకాళహస్తి మండలం మిట్టకండ్రిగ గ్రామం సమీపంలో పడవేసి వెళ్లినారన్న ఆరోపణలతో , శ్రీకాళహస్తి రూరల్ పోలీసు వారు, ఇద్దరు మహిళలను అరెస్ట్ చేసి రిమాండ్ నకు పంపిన కేసు లో , ముద్దాయిలు తరుపున, శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన ప్రముఖ క్రిమినల్ డిఫెన్సు లాయర్ శ్రీ విప్పరపల్లి సాయిరాం శ్రీకాళహస్తి 12. వ అదనపు జిల్లా మరియు సెషన్సు కోర్టు నందు బెయిల్ పిటీషన్ దాఖలు చేసినారు. సదరు ప్రముఖ న్యాయవాది విప్పరపల్లి సాయిరాం , నిందుతులు తరుపున హాజరు అవుతుండటంతో ఈ కేసు పై ప్రజలలో మరింత ఉత్కంటత ఏర్పడడమే కాకుండా ఈ కేసు ఎన్ని మలుపులు తిరుగుతొందో అని చర్చించు కుంటున్నారు...........

## పెంచలకోన లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి విరాళం.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):** నాయుడుపేట మండలం కొనేటి రాజుపాలెం గ్రామానికి చెందిన ముప్పాళ్ళ జయరామరాజు సంపూర్ణమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు రెండు లక్షలు పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి వితరణగా ఇచ్చారు. 1, 00,116 అన్నదానానికి,మరో లక్ష 116 రూపాయలు ఆలయ నిర్మాణానికి అందజేశారు. ముప్పాళ్ళ రవీంద్ర రాజు , శేఖర్ రాజు,చంద్రశేఖర్ రాజు(నాయుడుపేట ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు), అర్జున్ రాజు మురళి రాజు లు విరాళ సొమ్మును ఆలయ అధికారులకు అందించారు.

# ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ను కలిసిన పేర్నాటి రాహుల్. బ్రదర్స్

**2024లో జగనన్నను సీఎంగా మిమ్మల్ని ఎమ్మెల్యేగా గెలిపించుకునే వరకు శ్రమిస్తాం. నియోజకవర్గంలో ఇప్పటివరకు ఎమ్మెల్యేలుగా పరిపాలించిన నాయకులు ఎవరు మీకు చాటి లేరు. మీకు మీరే చాటి మీకు ఎవరూ లేరు పోటీ పేర్నాటి బ్రదర్స్ రాహుల్. సురేష్**



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** పేర్నాటి బ్రదర్స్ రాహుల్. సురేష్ సూళ్లూరుపేట శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య ను ఆదివారం నాయుడుపేటలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే సంజీవయ్య ఆశయం నెరవేరాలని కోరారు. 2024లో జరగబోవు ఎన్నికలలో తమ శాయశక్తులు కృషి చేస్తామని ఆశ భావం వ్యక్తం చేశారు. 2024 లో రాష్ట్రంలో వైసీపీ జెండా రెపరెపలాడే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయటం. సూళ్లూరుపేట నియోజకవర్గం ఎమ్మెల్యేగా కిలివేటి సంజీవయ్య అనే మీరు ప్రమాణ స్వీకారం చేయటం తద్దిమని వారు జోష్యం పలికారు. నియోజకవర్గంలో మాలాంటి కార్యకర్తలు అభిమానులు మీకోసం మీ గెలుపు కోసం శక్తివంతన లేకుండా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. రాజకీయంగా ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా ఎక్కడ తగ్గకుండా జంకకుండా జగనన్న ఆశయాల కోసం అడుగులు ముందుకు వేస్తున్న మీలాంటి వ్యక్తి ఈ నియోజకవర్గానికి అవసరమని పార్టీలకు అతీతంగా ప్రజలు కోరుకుంటున్నారని వారు తెలిపారు. మీలాంటి మచ్చలేని నాయకుడు ఎక్కడ ఏమి ఆశించకుండా ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా కరోనా కష్టకాలంలో ప్రాణాలుకు లెక్కచేయకుండా ప్రజల కోసం మీరు పడ్డ తపన ప్రతి ఓటరు ప్రతి చిన్న పెద్ద గుర్తుపెట్టుకో నువ్వు ఉన్నారని వారు తెలిపారు. కుటుంబంలో అన్నదమ్ముల మధ్య చిన్న చిన్న విభేదాలు రావడం సర్వసాధారణం అవసరమైనప్పుడు అందరూ కలిసి ఓ శుభకార్యం చేసే విధంగా. మన వైసీపీ పార్టీలో కూడా చిన్నచిన్న విభేదాలతో దూరంగా ఉన్న ప్రతి ఒక్కరు మిమ్మల్ని ఆదరిస్తారని మీ గెలుపు కోసం వారు కృషి చేస్తారని చేయాలని అలా జరగాలని భగవంతుని కోరుకుంటున్నామని వారు తెలిపారు. ఏది ఏమైనా మీలాంటి నాయకులు ప్రజలకు అవసరమని కచ్చితంగా మీరు గెలవడం తథ్యమని వారు తెలిపారు

## మాట తప్పని,మడమ తిప్పని నాయకుడు

# ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి.







**పేదల పక్షపాతి,సంక్షేమ పథకాలతో బడుగు,బలహీన వర్గాల్లో వెలుగులు నింపిన మహానేత జగనన్న. ఇప్పటికే మొత్తం 3643 మందికి రూ 1,11,01,000లతో పాటు నూతన పెన్షన్ దారులు 55 మందికి రూ 1,65,000లతో 3,698 మంది అర్హులకు రూ1,12,66,000 అందిస్తున్న ఘనత జగనన్నకే సాధ్యం**

**సూళ్లూరుపేటలో పింఛన్ పెంపు మహోత్సవంలో కిలివేటి సంజీవయ్య.**



**తిరుపతి జిల్లా నాయుడుపేట మేజర్ న్యూస్** మాట తప్పని,మడమ తిప్పని మహానాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డని, పేదల పక్షపాతిగా ఇచ్చిన మాటకు కట్టుబడి 3వేల రూపాయలకు పింఛన్ ను పెంచి ఇవ్వడం జరిగిందని సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య అన్నారు.ఆదివారం పింఛన్ పెంపు మహోత్సవంలో భాగంగా సూళ్లూరుపేట లోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో వైఎస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమంలో పాల్గొని,లబ్ధిదారులకు నగదును అందజేశారు.ఈ సందర్భంగా సంజీవయ్య మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలో 55 మందికి నూతన పెన్షన్లను ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికే మొత్తం 3643 మందికి రూ 1,11,01,000లతో పాటు నూతన పెన్షన్ దారులు 55 మందికి రూ 1,65,000లతో 3,698 మంది అర్హులకు రూ1,12,66,000 అందిస్తున్న ఘనత వైకాపా ప్రభుత్వానిదేనన్నారు.సంక్షేమ పథకాలతో బడుగు,బలహీన వర్గాల్లో వెలుగులు నింపి, పింఛన్ పెంపుతో ప్రతి అవ్వ,తాతల కళ్ళల్లో ఆనందాన్ని మరింత రెట్టింపు చేసి,నవరత్నాలను అమలు చేసిన విశ్వసనీయత కలిగిన ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమన్నారు.

విప్లవాత్మక మార్పులతో ఎలాంటి వివక్ష,అవినీతి లేకుండా నేరుగా లబ్దిదారులుకు అందచేస్తున్న జగనన్నను 2024 ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ చిన్ని సత్యనారాయణ, పోలూరు పద్మ మిల్టన్,సూళ్లూరుపేట టౌన్ కన్వీనర్ అయితా శ్రీధర్,స్టేట్ డైరెక్టర్లు తుపాకుల ప్రసాద్,మల్లి సుమతి శ్రీనివాసులు, కౌన్సిలర్ల మీజూరు రామకృష్ణా రెడ్డి,బందిలి మహేష్, సన్నారెడ్డి,సౌజన్య,ఉమ్మిటి రమ్య,లక్ష్మమ్మ, విజయలక్ష్మి, షాహిద్ ఫయాజ్,కో ఆప్షన్ బాబు రావు,కాకి శ్రీరామమూర్తి, సన్నారెడ్డి గోపి,శ్రీ చంగాలమ్మ పరమేశ్వరి దేవస్థానం బోర్డు సభ్యులు పద్మజ,7వ వార్డు ఇంఛార్జి అఖిల్,18వ వార్డు ఇంఛార్జి ఫయాజ్,గజేంద్ర రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# మొలకలపూడిలో ప్రారంభమైన క్రికెట్ టోర్నమెంట్ పోటీలు.



## సుంకర కృష్ణ యాదవ్,స్థానిక యూత్ ఆధ్వర్యంలో నిర్వహణ.

**చిట్టమూరు మేజర్ న్యూస్** సంక్రాంతి పండుగల సందర్భంగా చిట్టమూరు మండలం మొలకలపూడిలో ఉత్సాహంగా,ఉల్లాసంగా నిర్వహించ తలపెట్టిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఆదివారం మొదలయ్యాయి.స్థానిక యువ నాయకులు సుంకర కృష్ణ యాదవ్,స్థానిక యూత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న క్రికెట్ పోటీలలో ఇప్పటికే నమోదు చేసుకున్న జట్లుతో ప్రారంభమైన పోటీలను ఈనెల 18వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. గత 15 సంవత్సరములుగా సంక్రాంతి పండుగ సమయంలో క్రమం తప్పకుండా ఏటా క్రికెట్ టోర్నమెంట్ పోటీలను మొలకలపూడి యూత్ ఆధ్వర్యంలో స్థానిక యువ నాయకులు సుంకర కృష్ణ యాదవ్ సహకారంతో నిర్వహిస్తున్నామన్నారు.ఏటా క్రికెట్ టోర్నమెంట్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్న సుంకర కృష్ణ యాదవ్ ఈ ఏడాది మరింత ప్రోత్సాహక బహుమతులను ప్రకటించడంతో స్థానిక యువకులు కృష్ణ యాదవ్ ను కలిసి అభినందించారు. టోర్నమెంట్ నిర్వహణ ఖర్చులతో పాటు,ఈ సంవత్సరం క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 20016రూపాయలు,రెండవ బహుమతి 10016 రూపాయలు ప్రకటించడంపై క్రీడాకారులందరూ అభినందించి, హర్షం వ్యక్తం చేశారు.ఈ టోర్నమెంట్ కు సలహాదారులుగా కల్లూరు గోవర్ధన్,టక్కోలు శేఖర్,దొడ్డగ వెంకటరమణ,ట్రోఫీ దాతలుగా నారాయణ,శరత్,సుంకర బాలాజీ,మెంటర్ గా తీపలపూడి సునీల్,కామెంటరీ చిట్టేటి సురేష్ మరియు టోర్నమెంట్ కమిటీ నిర్వాహకులుగా వ్యవహరించనున్నట్లు తెలిపారు.

# శిరిడి సాయి అక్షయ సమితి వారి సహాయంతో దుప్పట్ల పంపిణీ



**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు మండలంలోని తూపిలి పాలెం లోని గిరిజన కాలనీలో శిరిడి సాయి అక్షయ సమితి నిర్వాహకులు అల్లం రమణయ్య వారి బృందం సహకారంతో పేదలైన గిరిజన కాలనీవాసులకు ఆదివారం దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యులుగా వాకాడు మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు వాటం గారి వెంకటరమణయ్య జమీన్ కొత్తపాలెం పంచాయతీ ఉపసర్పంచ్ మారం రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి తూపిలిపాలెం పెద్ద కాపు మాజీ సర్పంచ్ ఆర్కాట్ మహేంద్ర పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు వెంకటరమణ మాట్లాడుతూ శిరిడి సాయి అక్షయ సమితి రమణయ్య వారి బృందం ఎంతోమంది పేదలకు పేద విద్యార్థులకు ఆ సమితి తరపున ఎంతో సహాయం చేశారని ఆయన అన్నారు కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇవే కాకుండా ఐ క్యాంపు ల ద్వారా వృద్ధులకు కంటి అద్దాల పంపిణీలు ఇటువంటి కార్యక్రమాలు చేశారని వారిని అభినందించారు మహేంద్ర మాట్లాడుతూ మేము కొత్తగా కాపులైన తర్వాత మొట్టమొదటి సేవా కార్యక్రమంలో భాగస్వాములు చేసినందుకు శిరిడి సాయి అక్షయ సమితి నిర్వాహకులు అల్లం రమణయ్య గారికి వారి సహస్ర బృందం వారికి తూపిలి పాలెం ప్రజల తరపున శిరిడి సాయి సమితి వారికి ధన్యవాదాలు తెలిపారు

# పేదలకు దుప్పట్లు పంపిణీ




**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** సమాజంలోని వృద్ధులు, అనాధలను, పేదలను ఆదుకోవాల్సిన సామజిక భాధ్యత అందరి పైన ఉందని శ్రీరామ దూత చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు మిద్దె వెంకటేశ్వరరావు, పద్మజ రవి విజయ్ కుమార్ లు పేర్కొన్నారు ఆదివారం అనుమసముద్రం పేట మండలం కావలి యడవల్లి గ్రామములో శ్రీ రామ దూత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామజిక సేవే లక్ష్యం గా శ్రీ రామ దూత చారిటబుల్ ట్రస్ట్ పని చేస్తుందన్నారు. ఈ మేరకుకావలి యడవల్లి గ్రామములో ట్రస్ట్ ప్రతునిధులు, గ్రామ నాయకులు ఏలూరు మాల్యాద్రి నాయుడు, మన్నం మోహన్ గ్రామ సర్పంచ్ ముప్పురి ధనమ్మ ఏలూరు సురేష్ బాబు (చిట్టి ) గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగాసుమారు 1000 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు

# ఆర్యవైశ్యులకు అండగా ఉంటా





## 2024లో వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే

## హామీ ఇచ్చిన మాజీ మంత్రి పొంగూరు నారాయణ

## నెల్లూరులో ఘనంగా అర్బన్ ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం.

**నెల్లూరు మేజర్ న్యూస్:**రాబోయేది,తెలుగుదేశం ప్రభుత్వమేనని,ఆర్యవైశ్యులందరికి అండగా ఉంటానని,మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్చార్జి పొంగూరు నారాయణ హామీ ఇచ్చారు. నెల్లూరు మైపాడు రోడ్డు కేపిఆర్ కళ్యాణ మండపం ర్బన్ ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నారాయణతోపాటు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్లు పాల్గొన్నారు. ముందుగా వారికి సంఘం నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నారాయణ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. నూతన కమిటీ సభ్యులందరిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం పొంగూరు నారాయణ మాట్లాడారు. కియా మోటార్స్ తీసుకువచ్చేందుకు చంద్రబాబునాయుడు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. కియా మోటార్స్ ద్వారా తయారయ్యే ప్రతీ కారుని ఎక్కడైనా విక్రయించినా,దానికి వచ్చే జీఎస్టీలో మన రాష్ట్రానికి వాటా వస్తుందన్నారు. ఆ వచ్చిన వాటాతోనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేయవచ్చన్న గొప్ప ఆలోచనలు చంద్రబాబునాయుడు చేసేవారన్నారు. మీరందరూ సక్రమంగా వ్యాపారాలు చేసి బాగా ట్యాక్సులు కడితే, ప్రభుత్వాలు సక్రమంగా నడుస్తాయని చెప్పారు. అందుకనే 2014 నుంచి 2019 టీడీపీ ప్రభుత్వం ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా అభివృద్ధి, సంక్షేమ పథకాల్ని అమలు చేసిందని గుర్తు చేశారు. ఆర్యవైశ్య సంఘం లాంటి అసోసియేషన్ సేవా కార్యక్రమాలు బాగా చేస్తాయని చంద్రబాబు చెప్పేవారన్నారు. పార్థివ శరీర వసతికి అప్పట్లో ల్యాండ్ అడిగారని,అడిగిన వెంటనే అందుకు ల్యాండ్ ఇవ్వడం జరిగిందన్నారు. దానికి రూ. 2 కోట్లు వెచ్చించి వసతిని చాలా బాగా నిర్మించారని సంఘం సభ్యుల్ని ఆయన కొనియాడారు.

# నెల్లూరు లో జనసేన పార్టీ మూడు డివిజన్ ల ఇన్చార్జిలు నియామకం.



**నెల్లూరు మేజర్ న్యూస్:**నెల్లూరు నగరంలోని స్థానిక జనసేన పార్టీ జిల్లా కార్యాలయం నందు జనసేన పార్టీ నగర అధ్యక్షులు సుజయ్ బాబు సమక్షంలో 23వ డివిజన్ ఇన్చార్జిగా పసుపులేటి శ్రీనివాసులు, 11వ డివిజన్ ఇన్చార్జిగా సాయి సత్యేంద్రనాథ్, 21 వ డివిజన్ ఇన్చార్జిగా జాలే మధుసూదన్ రావు లను నియమించి వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు ఎన్నికల కోసం కష్టపడి పార్టీ అభివృద్ధికి తోడ్పడాలని జనసేన తెలుగుదేశం పార్టీ ఏ అభ్యర్థులు నిలబడిన గెలిచే వరకు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో షేక్ ఆలియా, జీవన్ , అజయ్ బాబు, శ్రీనివాస్ ముదిరాజ్ , శ్రీమంతుల కిషోర్ , ఆనంద్ , కార్తీక్ జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

# బీసీల వెన్ను ను విరుస్తున్న వైసీపీ ప్రభుత్వం .



**సామాజిక యాత్రల పేరిట వైసీపీ నేతలు బీసీలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు.**

**బీసీ భవన్ మొండి పిల్లర్లు అనిల్ అసమర్ధత కు అద్దం పడుతున్నాయి.**

**- బీద రవిచంద్ర యాదవ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి**

నెల్లూరు,మేజర్‌న్యూస్: నెల్లూరు నగరంలోని టీడీపీ జిల్లా కార్యాలయం వద్ద పార్టీ అనుబంధ బీసీ సంఘాలు ఏర్పాటుచేసిన జయహో బీసీ వాహనాలను ప్రారంభించిన మాజీ మంత్రి పొంగూరు నారాయణ, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, పరసా వెంకట రత్నం, వెంకటేశ్వర రెడ్డి, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ,చెంచల బాబు యాదవ్,కొండూరు పోలిశెట్టి,పిల్ రావు,రాఘవేంద్ర. అనంతరం బీసీలపై జరుగుతున్న దాడులు హత్యలు ప్రజలకు తెలిపేలా పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బీద రవిచంద్ర మాట్లాడుతూవైసీపీ పాలన లో బలహీన వర్గాల పై దాడులు, హత్యలు , భూ ఆక్రమణలు పేట్రేగిపోయాయని మొత్తుకున్నా ఈ ప్రభుత్వంలో ఏ మాత్రం చలనం లేదు.4 ఏళ్ల వైసీపీ పాలన లో 74 మంది టిడిపి ఇతర పార్టీల బీసీ నేతలు ప్రాణాలు కోల్పోయారు.5 వేల మందికి పైగా క్షతగాత్రులు అయ్యారు, ఆస్తులను పోగొట్టుకున్నారు.సామాజిక యాత్రల పేరిట నేడు హడావుడి చేస్తున్న బీసీ మంత్రులారా.... ఆదరణ, ఇతర బీసీ పథకాలను జగన్మోహన్ రెడ్డి నిలిపి వేసినప్పుడు ఏమైపోయారు?76 వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధులను జగన్ మోహన్ రెడ్డి దారి మళ్ళిస్తే నేడు సామాజిక యాత్రలు చేస్తున్న బీసీ మంత్రులు ఎందుకు ప్రశ్నించలేక పోయారు? రాజకీయ రిజర్వేషన్ లను వైసీపీ ప్రభుత్వం 10 శాతం తగ్గించి బీసీ లకు ద్రోహం చేసింది. గ్రామస్థాయి నుంచి పార్లమెంట్ స్థాయి వరకు బీసీ నాయకత్వాన్ని అందించిన ఘనత తెలుగుదేశం పార్టీ ది.తెదేపా హయాంలో బీసీ భవనాలను జిల్లా కొకటి ఇచ్చాం. అందర్నీ ఒప్పించి అడ్డంకులను అధిగమించి నెల్లూరు నగర నడి బొడ్డున బీసీ భవన్ నిర్మాణం చేపట్టాం. వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక జిల్లా మంత్రి గా అనిల్ బాధ్యత చేపట్టారని తెలిసి పార్టీలకు అతీతంగా సంబరపడ్డాం. సొంత జిల్లాలో బీసీ భవన్ పెండింగ్ నిర్మాణం పూర్తి చేయలేని మంత్రి పదవి దేనికోసం ?నారాయణ, అచ్చెన్నాయుడు, సోమిరెడ్డి, అజీజ్ పేర్ల తో ఉన్న బీసీ భవన్ శిలా ఫలకాలనైతే అనిల్ ధ్వంసం చేయగలిగారు... బీసీ భవన్ నిర్మాణం మాత్రం పూర్తి చేయలేక పోయారు.మీసం మెలేయడం, తొడగొట్టి సవాల్ విసరడం తెలిసిన అనిల్ కు జిల్లాలో బిసి భవన్ నిర్మాణం పూర్తి చేయాలని తెలియకపోవడం శోచనీయం.175 నియోజక వర్గాల్లో, 13 పాత జిల్లాల్లో ఒక్క చోట కూడా బీసీ భవన్ నిర్మాణం జరగలేదంటే బీసీలపై వైసీపీ ప్రభుత్వం కు ఉన్న చిత్తశుద్ధి ఏమిటో పూర్తిగా స్పష్టం అవుతోంది.ఒక్కో కులాన్ని నాలుగు ముక్కలు చేసి కార్పొరేషన్లు ఇచ్చారు. ఒక్క కార్యాలయం లో కూడా కూర్చోవడానికి కుర్చీ లేదు, ఒక్క అటెండర్ లేడు, పోతే పలకరించే దిక్కులేదు.ఒక కార్పొరేషన్ కు కూడా నిధులు కేటాయించిన పరిస్థితి లేదు. ఏ ఒక్క కార్పోరేషన్ చైర్మన్ కైనా ఒక్క రూపాయి ఖర్చు పెట్టే పరిస్థితి లేదు.బలహీన వర్గాల ఆత్మగౌరవం, సామాజిక ఆర్థిక ఉన్నతిని కోరుకునే పార్టీలను బీసీ లు ఆదరించాలి. బీసీలకు రాజ్యాధికారం ఇచ్చే ఏకైక పార్టీ టిడిపి యే.ఉమ్మడి మేనిఫెస్టో తో రానున్న తెలుగుదేశం - జనసేన పార్టీ లను బీసీ లు ఆదరించాలి. మోసాలు, కుట్రలు, అరాచకాలకు పాల్పడే వైసీపీ కి ఓట్లతో బుద్ధి చెప్పాలి.

# జగన్ తోనే సామాజిక న్యాయం సాధ్యం - మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

**జనవరి 19 నిర్వహించే అంబేడ్కర్ విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలి.**

**వైసీపీ తరఫున నెల్లూరు ఎంపీ స్థానానికి పోటీ చేస్తున్నా - వి.పి.ఆర్**

**స్పష్టతనిచ్చిన శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి**

నెల్లూరు,మేజర్‌న్యూస్: జిల్లా వైసీపీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని మాగుంట లేఅవుట్‌లో ఉన్న పార్టీ జిల్లా కార్యాలయంలో ఈ నెల 19న విజయవాడలో నిర్వహించనున్న అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు సంబంధించి సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, విజయా డెయిరీ ఛైర్మన్ కొండ్రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముందుగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. సామాజిక న్యాయానికి గుర్తుగా దాదాపు 404 కోట్ల రూపాయలతో సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీర్చిదిద్దిందన్నారు. స్వరాజ్ మైదానంలో 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని, మ్యూజియాన్ని తీర్చిదిద్దడం సీఎం జగన్‌మోహన్‌రెడ్డిగారికే సాధ్యమైంది. అంబేడ్కర్ విగ్రహంతో పాటు మినీ థియేటర్, స్కై లైటింగ్, ఫౌంటెన్లు, ఫుడ్ కోర్టులు వంటి అనేక వసతులు కల్పించారు. ఇక సామాజిక న్యాయం విషయంలో సీఎం జగన్ గారు దేశానికే ఆదర్శంగా నిలిచారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతి చోటా సామాజిక న్యాయానికి పెద్దపీట వేశారు. ఇక సామాజిక న్యాయానికి ప్రతీకగా అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కణలో మనమూ భాగస్వాములు కావాలి. జనవరి 19వ తేదీన జరిగే ప్రారంభోత్సవానికి అనుబంధంగా జిల్లా స్థాయిలో పలు కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుంది. నియోజకవర్గ ఎమ్మెల్యే లేదా ఇన్‌ఛార్జులు తమ తమ నియోజకవర్గాల్లో జనవరి 8, 9 తేదీల్లో అసెంబ్లీ స్థాయి



సమావేశాలు నిర్వహిస్తారు. ఈ సమావేశాలకు నియోజకవర్గ పరిశీలకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు, జేసీఎస్ ఇన్‌చార్జులు, సచివాలయం కన్వీనర్లు, నామినేటెడ్ ప్రజాప్రతినిధులు, పలువురు మేధావులు పాల్గొంటారు. జనవరి 9 నుంచి 12 వరకు గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తారని చెప్పారు. ప్రతి సచివాలయం పరిధిలో ఐదుగురిని ఎంపిక చేసి విజయవాడలో జనవరి 19న జరిగే ప్రారంభోత్సవానికి వెళ్లేలా ప్రణాళిక చేయాలన్నారు. విజయవాడకు వెళ్లలేని వారికి వీడియో టెలికాస్ట్ ద్వారా కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం అవుతుందని అన్నారు.ఎంపీ స్థానానికి పోటీపై స్పష్టతనిచ్చిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిఇటీవల పలు మీడియాల్లో ప్రచారం అవుతున్న అసత్య అంశాలపై జిల్లా వైసీపీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిస్పష్టత ఇచ్చారు. ఈ రోజు జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి అనుగుణంగా నిర్వహించిన సన్నాహక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వైసీపీ తరఫున నెల్లూరు ఎంపీగా పోటీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. తన ప్రమేయం లేకుండా మీడియాలో జరుగుతున్న ప్రచారం ఆశ్చర్యం కలిగించిందని అన్నారు. అందుకే వాటి గురించి పట్టించుకోవడం లేదని అన్నారు. అలాంటి అసత్య ప్రచారాలు చేయడం సరికాదని అన్నారు. ఎలాంటి అపోహలు వద్దని, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు వివరించారు. దాంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ సత్యనారాయణరెడ్డి, మహిళా అధ్యక్షురాలు మొయిళ్ల గౌరి, జిల్లా యూత్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు కామరాజు, ఇతర కార్పొరేటర్లు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## "మంత్రి కాకాణి కి ఘన స్వాగతం పలికిన వీరంపల్లి గ్రామస్తులు"



నెల్లూరు,మేజర్‌న్యూస్:"యువత కేరింతలతో, మహిళల మంగళహారతులతో, డప్పు వాయిద్యాలు, బాణా సంచాల మోతతో మారుమోగిన వీరంపల్లి గ్రామం""మంత్రి కాకాణి చేతుల మీదగా నూతన పెన్షన్ ల పంపిణీ, రైతులకు పట్టాల పంపిణీ మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు" "మంత్రి కాకాణి వీరంపల్లి పర్యటనలో స్థానిక ప్రజలు ఎదురేగి తమ గ్రామాలు ఈ స్థాయిలో అభివృద్ధి చెందుతాయని ఎన్నడూ ఊహించలేదని... అధికార పార్టీ శాసన సభ్యునిగా, మంత్రిగా మీరు చేసిన అభివృద్ధి ఎన్నటికీ మర్చిపోలేమని హర్షం వ్యక్తం చేసిన ప్రజలు""దశాబ్దాల కాలంగా ఎంతోమంది శాసనసభ్యులని చూసామని, వీరంపల్లి గ్రామం మీ హయాంలో అభివృద్ధి జరిగినంతగా ఎన్నడూ జరగలేదని మంత్రి కాకాణి ని ఘనంగా అభినందించిన గ్రామానికి చెందిన వృద్ధులు""సర్వేపల్లి నియోజకవర్గం, మనుబోలు మండలం, వీరంపల్లి గ్రామంలో నిర్వహించిన నూతన పింఛన్ ల మంజూరు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కాకాణి"సర్వేపల్లి నియోజకవర్గం, మనుబోలు మండలం, వీరంపల్లి గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మించిన పలు సిమెంటు రోడ్లు, సైడ్ కాలువలను ప్రారంభించిన మంత్రి కాకాణి"."వీరంపల్లి గ్రామపంచాయతీలో తమ ప్రభుత్వ హయాంలో ఇప్పటివరకు 11 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు పూర్తి చేశాం - మంత్రి కాకాణి""గడప దాటకుండా సంక్షేమ పథకాలు - మంత్రి కాకాణి".
అర్హత ఉంటే చాలు ఇంటి ముంగిటకే పింఛన్ కాకాణి"
"దేశంలో ఎక్కడా లేనివిధంగా 3 వేల రూపాయలు పింఛన్ - మంత్రి కాకాణి". "హామీలు సంపూర్ణంగా నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి - మంత్రి కాకాణి""పేదల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్నాం - మంత్రి కాకాణి"."ఎన్నికలు వస్తున్నాయంటే కిరాయి సోమిరెడ్డికి పండగ - మంత్రి కాకాణి""ఎన్నికల్లో పోటీ చేయాలని పార్టీ ఫండ్ తో పాటు వివిధ వర్గాలు, వ్యాపారులను బెదిరించి చందాలు వసూలు చేయడం, వచ్చిన చందాలలో కొద్ది శాతం ఖర్చు చేసి మిగిలిన నగదుతో ఐదేళ్లు గడపటం కిరాయి సోమిరెడ్డికి అలవాటుగా మారింది ."కిరాయి సోమిరెడ్డికి సర్వేపల్లి లో గెలవాలి, ప్రజలకు సేవ చేయాలి అని జ్ఞానం ఏ రోజు లేదు... ఎన్నికలు రావాలి తాను చందాలు దండుకోవాలి... తాను బతకాలి అనే దురాశతోనే కిరాయి సోమిరెడ్డి వ్యవహరిస్తున్నాడు "ఇప్పటికే 5 సార్లు పోటీ చేసి కిరాయి సోమిరెడ్డి ఓటమి చెంది రికార్డు సృష్టించాడని, ఆ రికార్డును ఇంకెవరు కూడా బ్రేక్ చేయలేరని వ్యంగ్యంగా వ్యాఖ్యానించిన మంత్రి కాకాణి" "తెలుగు దేశం పార్టీ నాయకులే మళ్లీ సోమిరెడ్డి నా అబ్బా... ఎందుకబ్బా ఓడిపోతాడన్న పరిస్థితి ఏర్పడిందన్న మంత్రి కాకాణి"."6వ సారి కూడా చందాలు దండుకొని ఓడిపోయేందుకు కిరాయి సోమిరెడ్డి సిద్ధమయ్యాడని, భారత దేశంలోనే ఇలాంటి రికార్డు ఎవరికి లేదని అది కిరాయి సోమిరెడ్డికి దక్కిందని ఎద్దేవా చేసిన మంత్రి కాకాణి.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా

## - ఏపీడబ్ల్యు జె ఎఫ్ , ఏపీ బి జే ఏ నూతన కార్యవర్గం ఎంపిక

## - జిల్లా మహాసభలో మంత్రి కాకాణి



**నెల్లూరు ,మేజర్ న్యూస్** జర్నలిస్టుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి అన్నారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏపీ డబ్ల్యూ జె ఎఫ్, ఏపీ బి జే ఏ జిల్లా మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాకాణి మాట్లాడారు. సమాజంలో జర్నలిస్టుల పాత్ర చాలా కీలకమైనదని పేర్కొన్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాజకీయ నాయకులకు జర్నలిస్టులతో విభేదాలు ఉండకూడదని చెప్పారు. ఒకరితో మరొకరికి సత్సంబంధాలు అవసరమని అభిప్రాయపడ్డారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా ఉందని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రిని ఘనంగా సత్కరించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్, ఆంధ్ర ప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ నూతన కార్యవర్గాన్ని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ, సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ కే సదారావు, ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ వెంకట్రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, ఏపీ బీజేఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, ఏపీడబ్ల్యూజే ఎఫ్ రాష్ట్ర నాయకులు నాగేశ్వరరావు, జిల్లా యూనియన్ నాయకులు బాలకృష్ణ, సుధాకర్, శ్రీధర్, బాలసుబ్రమణ్యం, మునీంద్ర, జయరాజ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు,ఎమ్మెల్యే.





**కావలి మేజర్ న్యూస్:**కావలి రూరల్ మండలం చెన్నై పాలెంలో ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, ఆప్కాబ్ చైర్మన్ అనిల్ బాబు ప్రారంభంలోని గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హారతులతో పూల బొకేలతో బ్రహ్మ రథాన్ని పట్టారు. అనంతరం అక్కడి నుంచి బాణసంచా కాలుస్తూ పూలవర్షం కురిపిస్తూ భారీ ర్యాలీకి స్వాగతం పలికారు. అనంతరం ప్రతి గృహానికి వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం బుక్లెట్ ను ప్రజలకు అందిస్తూ బుక్లెట్లో ఉన్న వివరాలను సంక్షిప్తంగా తెలియజేస్తూ, మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్లో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఏఇతర రాష్ట్రాల్లో లేవని రాబోయే ఎన్నికల్లో మరల జగన్మోహన్ రెడ్డికి ఓటేసి గెలిపించాలని వారు కోరారు. అనంతరం ఈ కార్యక్రమం ఏ ఎం సి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులుకార్యకర్తలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన నడివీధి పోలేరమ్మ తల్లి కార్యక్రమం.





**కావలి మేజర్ న్యూస్:**కావలి పట్టణంలో ఆదివారం స్థానిక పాతఊరునడివీధి పోలేరమ్మ తల్లి ఉత్సవాల కార్యక్రమం జనవరి ఏడో తారీఖు నుండి పదో తారీకు వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు అందులో భాగంగా ఆదివారం ఈ కార్యక్రమాలు ప్ అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి దంపతులు హాజరై పోలేరమ్మ దగ్గర పూజలు నిర్వహించారు. అలాగే పాత ఊరు పెద్దలైన రెడ్డి సామాజిక వర్గం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు ఈతముక్కల బాలమురళి, కాటా శ్రీనివాసులు రెడ్డి కుటుంబం సభ్యులు రామకోటరెడ్డి, మురళి రెడ్డి చందు దర్శి మహేంద్ర యాదవ్ తదితర నాయకులు ఎమ్మెల్యేకి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వాయిద్యాలతో మేడ తాళాలతో అక్కడ ప్రదేశము అలరించింది. పోలేరమ్మ దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు ,వీక్షకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేటి నుంచి అంగన్ వాడీలు విధులకు హాజరు

## కావాలి-జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి హెన సుజున్.



**నెల్లూరు మేజర్ న్యూస్:**పలు డిమాండ్ల సాధన కోరుతూ సమ్మెలో జిల్లాలోని అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్, మినీ అంగన్వాడి వర్కర్స్, ఈనెల 8వ తారీకు సోమవారం నుంచి తమ తమ అంగన్వాడి సెంటర్లలో విధులకు హాజరు కావాలని , జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సాధికారిత అధికారిణి హెన సుజున్ పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా నందలి మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో పనిచేస్తున్న అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్, మినీ అంగన్వాడీ వర్కర్స్ పై ఏపీ ప్రభుత్వం జీవో ఆర్ టి నెంబర్ 2 విడుదల చేసిన నేపథ్యంలో వారంతా విధులకు హాజరు కావాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన గడువు లోపు విధులకు హాజరుకాని అంగన్వాడి వర్కర్స్, వర్కర్స్, మినీ అంగన్వాడి వర్కర్స్, ప్రభుత్వం తీసుకునే చర్యలకు బాధ్యులు అగుదురని హెన సుజున్ పేర్కొన్నారు.

## జనసేన పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ గా బన్నీ వాసు ఎన్నిక.



**నెల్లూరు మేజర్ న్యూస్:** జనసేన పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ గా బన్నీ వాసు ఎన్నికయ్యారు. జనసేన పార్టీ కార్యనిర్వహక కమిటీ రాష్ట్ర కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు బన్నీ వాసు కు శాలువా కప్పి అభినందించినారు.

## వినూత్న రీతిలో కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలోమున్సిపల్ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె 13వ రోజుకు చేరింది. ఈరోజు శిబిరంలో కార్మికులు పొర్లు దండాలు పెడుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ ,రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారి ఆందోళన పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కార్మికుల సమస్యలు ఎప్పుడో పరిష్కరించి ఉండాల్సిన ప్రభుత్వం నాలుగున్నర సంవత్సరాలుగా కాలయాపన చేసినందునే సమ్మె చేస్తున్నారని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. డిమాండ్లు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు తురక సీనయ్య బిడదల మహేష్, బాబు, పోలయ్య, మహిళా నాయకులు చిన్నమ్మ ,జ్యోతి, నారాయణమ్మ, సునీత, వెంకమ్మ, కార్మికులు పాల్గొన్నారు.